కథ

గ్లోబల్ హాస్పటల్స్ - ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన శృంగార కథ


**తొలిరేయి అలక అతనికి ముచ్చటగానే వుంది. మలిరేయి అలక అతనికి ఇరకాటమే అయింది. ప్రతిరేయీ ఈ అలక అతనికిపుడు ప్రాణసంకటమే అయింది. ఈ అలకల దేవేరిని మంచి చేసుకోవడానికతను అలకా... చాలిక నీ అలక... అంటూ ప్రాధేయపడుతున్నాడు. ఎంతయినా భార్యేయుడు కదా!**

***

నిరువంగా, నిర్లిప్తంగా చూశాడు తన బెటరాఫ్ అలకవైపు. ఓ వైపు తిరిగి పడుకొని వుంది. ఆమె వీపుభాగం అతనికి కనిపిస్తోంది. బ్రహ్మదేవుడే స్వయంగా కొలత తీసుకుని కుట్టినట్టు అదో కొత్త సృష్టి అయినట్టు. జాకెట్ కొత్త డిజైన్‌తో మెరిసిపోతోంది. జాకెట్‌పైన చిన్న చిన్న డిజైన్‌తో కూడిన రంధ్రాలు ఆమె ధవళవర్ణ శరీరాన్ని మెరిపింపజేస్తున్నాయి.

జాకెట్‌కు-చీరకు మధ్య భాగం టెంప్టింగ్‌గా వుంది. నడుం మడత కాంతి పరావర్తనం చెందినట్టు వుంది. అతనిలోని మగపురుషుడ్ని రెచ్చగొడుతుందా భంగిమ.

మెల్లిగా అలక దగ్గరికి వెళ్లాడు. ఆమె నడుంమీద చెయ్యేశాడు. దిగ్గున లేచి తన నడుం భాగాన్ని చీరతో సరిచేసుకుంది. ఆ తర్వాత దుప్పటిని నిండుగా కప్పుకుంది.



"హుఁ.... నీ బాడీని గోనెసంచిలో ప్యాక్ చేసుకో... మరింత బాగుంటుంది." అతనికి ఒళ్లు మండి అన్నాడు.

***

అలక, నిరుపమ్‌ల పెళ్లయి రెండేళ్లయింది. ఈ రెండేళ్లలో అలక కనీసం ఏడువందల సార్లయినా అలిగి వుంటుంది. ఏదో ఓ కారణం చాలు ఆమె అలగడానికి.



"అసలు నీ పేరు అలకా అని పెట్టింది. ఇలాగే అలగడానికేనా?" అన్నాడోసారి నిరుపమ్. అంతే ఆ పాయింట్ లాగి మళ్లీ అలిగింది.

ఎవరైనా పెళ్లిలో అలుగుతారు. అదీ అబ్బాయి అలక పాన్పు ఎక్కుతాడు. అలాంటిది తన విషయంలో రివర్సయింది. అందంగా, ముద్దుగా ముద్దబంతిలా వుందని టెంప్టయి చేసుకోవడం తన తప్పయిందా?

అతనికి ఫస్ట్‌నైట్ గుర్తొచ్చింది. దాని తాలూకు ఫ్లాష్‌బాక్ గుర్తొచ్చింది. పెళ్లిచూపులు ... ఆ పెళ్లిచూపుల్లో తను అలకవైపు ఇష్టంగా చూసిన చూపులు... అవీ గుర్తొచ్చాయి.

ఫస్ట్‌నైట్

నిరుపమ్ యాంగ్జయిటీ ఫీలవుతూ ఎదురుచూస్తున్నాడు. వేసవి అయినా ఫస్ట్‌నైట్ ఏసిలో అరెంజ్ చేయడం వల్ల చల్లగాలి ప్రాణానికి హాయిగా వుంది. అంత ఏసిలోకూడా నిరుపమ్‌కు బాడీలో హీటర్లు వున్న ఫీలింగ్ కలిగింది. అలక గురించి ఆలోచనలే ఆ హీటర్లు అని మెల్లమెల్లగా అర్థమైంది.

***

తలుపు తెరుచుకుంది. అలక లోపలికి ఎంట్రీ యిచ్చింది. తెల్లచీర, మల్లెపూలు.. పాలగ్లాసు అలక నడిచి వస్తూంటే ఆమె కాళ్లపట్టాలు నేపథ్య సంగీతంలా శబ్దించాయి. ఓ క్షణం ఏమరుపాటుగా నడుం దగ్గర వున్న కొంగువక్కకు తప్పుకుంది.

ఒక్కక్షణం భూమండలాన్ని నిక్షిప్తం చేసుకున్నట్టు అనిపించింది. ఆమె నాభిని చూశాక... నడుం దగ్గర ఓ చిన్న మడత... ముందు నడుమ్మీద ముద్దు పెట్టుకుంటానా? హృదయమ్మీద మడత పేచీ పెడుతున్నట్టు అనిపించింది.

అలక మంచం దగ్గరకు వచ్చింది. నిరుపమ్ అలక భుజంమీద చెయ్యేశాడు. అలక కళ్లు టవ టవలాడించింది.

నిరుపమ్‌కు ఏం మాట్లాడాలో తోచలేదు.

అలకను మంచమ్మీద కూచోబెట్టాడు. మంచం చివర కూర్చుంది అలక.

"అలకా డియర్.. తెల్లచీర, మల్లెపూలు ... అన్నీ వైట్ కాంబినేషన్ ... ఎంత బావుందో ... పైగా దాంట్లో ఓ ఫినిషింగ్ టచ్ కూడా ఉంది. నీ కలర్ కూడా వైటే... బయట వెన్నెల కూడా తెలుపే... మంచమ్మీద బెడ్‌షీట్‌తో సహా."

అలక నిరుపమ వైపు

చూసింది... "గోడలకున్న పెయింట్... సీలింగ్ ఫ్యాన్ కూడా వైటే... ఆ విషయం మరిచిపోయారు." అంది అతనికి గుర్తుచేస్తున్నట్టు.

అతనోసారి గోడలవైపు, సీలింగ్ ఫ్యాన్ వైపు చూసి 'అరే... మర్చిపోయాను.' అన్నాడు నిరుపమ్.

అలక ఫక్కున నవ్వింది. అతను మురిపెంగా ఆమె పలువరుస వైపు చూసి 'నా పలువరుస కూడా ముత్యాల తెలుపే' అన్నాడు.

"ఈ రాత్రంతా తెల్లదనం గురించి చర్చించుకుందామా!" అంది అలక కాస్త చొరవచేసి.

అతనికి ఆమె రిటార్ట్ అర్థమైంది.



## బిగ్ బీతో స్వప్నసుందరి

దాదాపు రెండు దశాబ్దాల తరువాత డ్రీమ్ గర్ల్ హేమమాలిని, అమితాభ్ బచ్చన్‌తో కలిసి 'బాగ్‌బా' చిత్రంలో చేస్తున్నది. "ఇంకా నిన్నో, మొన్నో సత్తే పే సత్తాలో చేసినట్లే వుంది. ఇన్నేళ్లు గడిచాయంటే నమ్మ బుద్ధి కావటం లేదు. అమిత్‌జీ చాలా స్వీట్ వ్యక్తి. ఇన్నేళ్లుగా కాంటాక్ట్‌లో లేకపోతేనేం? చక్కగా కలిసిపోయి మునుపటి ఫీలింగే కలిగించారు. నా కూతుళ్లు ఈశ, అహాన నాట్యరంగంలో కీర్తి సంపాదించి 'వైల్డ్ డాటర్స్' అనిపించుకోవాలనేది నా ఆశయం" అనే హేమ, ఇప్పటి దాకా 'నూపుర్, రంగోలీ, తేరహ పన్నే, వుమెన్ ఆఫ్ ఇండియా, జై మాతా కీ' వంటి సీరియల్స్ నిర్మించింది. 'జై మాతా కీ' స్టార్ ప్లస్‌లో రెండో మారు ప్రసారమవుతున్నది. త్వరలో రాజ్యసభకు నామినేట్ కాబోతుంది.

"సారీ" అన్నాడు సిగ్గుపడుతూ. ఆ తర్వాత ఏం చేయాలో ఎవరూ చెప్పనవసరం లేకుండానే అసంకల్పిత చర్య... ప్రతి చర్య మొదలైంది.

అలక భుజం మీద వేసిన చేతిని కిందికి జార్చాడు నిరుపమ్. ఆ చేయి ఆమె నడుం మడత దగ్గర ఆగింది. అతను మోకాళ్లమీద నేలమీద కూచున్నాడు. ఆమె లేత పొట్టమీద తన పెదవులు ఆన్చాడు. అతని చేయి ఆమె కుచ్చిళ్లమీద పడింది.

***

ఆమె ఒంటిమీద ఉన్న ఒక్కో అచ్ఛాదనను అతను బహిష్కరిస్తూ వచ్చాడు. ఆమె అనాచ్ఛాదిత దేహంమీద విశ్రమించే సమయంలో అతన్ని తోసేసింది అలక.

అతను ఉలిక్కిపడ్డాడు... కంగు తిన్నాడు. కంగారు పడ్డాడు. శృంగారావేశ సమయంలో ఉపద్రవం ఏమిటో అర్థం కాలేదు.

"ఏయ్ అలకా– ఏమైంది?" అడిగాడు నిరుపమ్.

"నేను అలిగాను" అంది ముడుచుకొని.

"నువ్వు అలిగావా? అలక పాన్పులు ఎక్కాల్సిన నేనే ఆ పని చేయలేదు. అయినా నువ్వు అలగడమేమిటి?... పోనీ ఎందుకు అలిగావో చెప్పు" బ్రతిమలాడే ధోరణిలో అన్నాడు.

"పెళ్లి చూపుల్లో మీ అమ్మ వాళ్లేమన్నారు?" అడిగింది అలక.

"ఏమన్నారు?... అమ్మాయి బాగానే వుందని అన్నారు. అయినా ఆ విషయం ఇప్పుడు అంత అవసరమా?.... అదీ ఈ టైంలో..." ఆమె పెదాలమీద తన పెదాలు ఆన్చబోతూ అన్నాడు.

అతని పెదాలను తన చేతులతో వారిస్తూ.

'అమ్మాయి గుండ్రంగా ఉందేమిటని అన్లేదు" అంది సూటిగా అతని కళ్లలోకి చూస్తూ...

"అలా అన్నారా?.... అయినా అది కాంప్లిమెంట్‌గా అని వుంటారు?"

"అదేం కాదు... నేను గుమ్మటంలా వున్నానని వాళ్ల ఉద్దేశం" అంది మూడంకె వేస్తూ.

"అదేం కాదు అలకా... అయినా ఆ విషయం నేను కనుక్కుంటాన్లే.. ఇప్పుడీ చర్చ ఎందుకు... ప్లీజ్..." అంటూ దాదాపు అరగంటన్నర సేపు బతిమలాడి తన దారిలోకి తెచ్చుకున్నాడు. ఆ తర్వాత మాత్రం బుద్ధిగా కోపరేట్ చేసి, అతన్ని తెల్లవార్లూ నిద్రపోనివ్వలేదు. తెల్లవారేక... పగలయ్యేంతవరక్కూడా..."

కాస్త అలకకు తిక్క వుంటే వుంది గానీ... మంచి వైఫే... అనుకున్నాడు నిరుపమ్.

***

అలా వాళ్ల కాపురం మొదలైంది. ఆ తర్వాత నుంచి అతనికి అలకనుంచి అలకల అస్త్రాలు మొదలయ్యాయి. రోజూ... ఏదో విషయంపై అలగడం తను అలక తీర్చడం రివాజైంది.

ఓరోజు లేటుగా వచ్చాడని, ఇంకోరోజు మీ బట్టల్లోనుంచి మరో రకం స్ప్రే వాసన వస్తోందని, ఇంకోరోజు చొక్కా జేబులో మల్లెపువ్వేవో వుండిపోయాయని... చివరాఖరికి ... ఏదైనా ఓ రోజు అలక... అలగలేదంటే నిరువమ్‌కి పిచ్చెక్కిపోయే పరిస్థితికి వచ్చింది.

***

నిరుపమ్‌కు దాదాపు పిచ్చెక్కినంత పనయింది. అలకలో అన్నీ మంచి లక్షణాలే... తనకు అనుగుణంగా ఎలా నడుచుకోవాలో తెలుసు. బెడ్ మీదైతే చెప్పనక్కర్లేదు. దేనికీ అభ్యంతరం పెట్టదు. కలిసి స్నానం చేస్తుంది. ఎప్పుడైనా... ఎక్కడైనా... ఎలాంటి పొజిషన్‌లో అయినా సరే... తన కోరిక తీరుస్తుందని... ముద్దుల విషయంలో మురిపాల విషయంలో ఏ లోటూ చేయదు. అస్తమానం అలగడం తప్ప.

ఆ ఒక్క అలకే... అలకలో చంద్రుడిలో మచ్చలా మిగిలిపోయింది. సర్గ్గా అలాంటి సిట్యుయేషన్‌లోనే ఓ ఇన్సిడెంట్ జరిగింది.

***

అలక షాకయ్యింది. ఇన్నాళ్లు తనను ఎంతో ప్రేమగా చూసుకుంటూ తను అలగ్గానే తన అలక తీర్చి బ్రతిమలాడి, తన దగ్గరికి వచ్చే నిరుపమ్ ఇప్పుడు నిర్లిప్తంగా వుంటున్నాడు. తన అలకను పట్టించుకోవడం లేదు. తన దగ్గరికి రావడం లేదు.

ఎన్నో రకాలుగా అతన్ని కదిపి చూసింది. అయినా నో ఛేంజ్. ఓరోజు అతను చూస్తుండగానే బట్టలు మార్చుకుంది. మరో

రోజు స్నానానికి వెళ్లి, అలానే ఒళ్లు తుడుచుకోకుండా వచ్చి అతని ముందే ఒళ్లు తుడుచుకుంది. అయినా అతని నుంచి రెస్పాన్స్ లేదు.

వెంటనే బామ్మకు ఫోన్ చేసి బావురుమంది. "ఒసే ముసలి డొక్కు బామ్మ... నువ్వు చెప్పినట్టే, పెళ్లయిన మొదటిరాత్రి నుంచీ అలుగుతూనే వున్నాను. నువ్వు చెప్పినట్టుగానే ఆయన నా అలక తీరుస్తూ వచ్చాడు.

పెళ్లయిన మొగాడ్ని ఎప్పుడూ అలక మంత్రంతో కట్టి పారేయాలని, అలా రోజూ అలిగితే... నీ చెప్పుచేతుల్లో వుంటాడని... అతని ధ్యాస పరస్త్రీల వైపు పోదని చెప్పావు. ఇప్పుడేమిటే... ఇలా రివర్సయింది?" అంటూ నెత్తీ, నోరు కొట్టుకుంది.

"సారీనే అలకా... నేను మీ తాతమీద ఇదే టెక్నిక్ ప్రయోగించి సక్సెస్ అయ్యాను. అందుకే నీకు చెప్పాను. ఐ కాంట్ హెల్ప్ యు!" అంది బామ్మ.

"ఛీ... నీ మాటలు వినడం నాదే బుద్ధి తక్కువ. బంగారం లాంటి మొగుడిని అలిగి ... అలిగి... దూరం చేసుకున్నాను. నీ అలక భరించలేకనే తాతయ్య తొందరగా టపా కట్టేసి వుంటాడు" అని టప్పున ఫోన్ పెట్టేసింది.

ఎప్పుడూ అలక నటిస్తూంటే, మొగుడనే శాల్తీ పెళ్లాం అలకకు భయపడి, ప్రేమగా వుంటాడని బామ్మ చెప్పిన మాటలు విని, మొగుడిమీద ప్రేమ వున్నా, అలక నాటకమాడి.. తనే ఇలాంటి పరిస్థితి తెచ్చుకుంది.

ఆ రాత్రి ఎలాగైనా సరే మొగుడ్ని బుజ్జగించి బ్రతిమలాడి, అతని అలక తీర్చాలని డిసైడై, షవర్ కింద గంటసేపు స్నానం చేసి, మొగుడికిష్టమైన గులాబీరంగు సింగిల్ పీస్ నైటీ వేసుకుంది.

***

"అదండీ సంగతి... మా బామ్మ మాటలు విని బుద్ధి తక్కువై అలక డ్రామా రెండేళ్లు కంటిన్యూ చేశాను. మీరిలా నామీద అలిగితే భరించలేను" అంది మొగుడి గుండెలమీద వాలిపోయి అలక.

"మై డియర్ అలకా... నేనిక అలక చాలించా... నువ్వు అలకా... చాలిక... అని బుద్ధిగా కామ్ అయిపోయావ్... దట్స్ గుడ్. ఓరోజు నువ్వు బామ్మతో ఈ అలక సీన్ గురించి చర్చిస్తూ వుంటే కార్డ్‌లెస్‌లో పొరపాటున విన్నా... వెంటనే సీన్ అర్థమై నేను అలక నటించా... కట్టుకున్న మొగుడ్ని ఆకట్టుకోవాలంటే అలక్కూడదు. అల్లరిగా... ముద్దుగా... గట్టిగా కౌగలించుకోవాలి" అన్నాడు. ఆమె సింగిల్ పీస్ నైటీని నేలమీదకి జారుస్తూ.

సరిగ్గా మొగుడు చెప్పిన పనే చేసింది. అక్కడ పనిలో రొమాంటిక్ హీటర్ పనిచేయడం మొదలుపెట్టింది. మొగుడు, పెళ్లాలు ఒకరికొకరు ఫైర్‌ప్లేస్‌లుగా మారారు.

ఆమె శరీరంలోని ఎత్తుపల్లాలను స్పీడ్ బ్రేకర్లను స్పర్శిస్తూ, తెల్లవారే వరకూ... రొమాంటిక్ వార్ కొ... న... సా... గి.... స్తూ... నే వున్నాడు.

ఆ రోజు మొదలు ఎప్పుడూ అలక అలిగిన సందర్భం లేదు.

ఓ ఫైన్ మార్నింగ్ అలక వాంతి చేసుకుంటుంటే ... నిరుపమ్ మామిడికాయలు పట్టుకుని రెడీగా వున్నాడు.